# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 21, అక్టోబర్ 2024 పేజీలు - 8


### ఈ నెల 21 నుండి 28 వరకు

# గ్రామాలలో పర్యటన

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనం నిమిత్తం వారం రోజులపాటు జిల్లాలో పర్యటించనున్న (21)మంది సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారుల బృందం. సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి. నల్గొండ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనం నిమిత్తం సివిల్ సర్వీసెస్ ప్రొబిషనరీ అధికారుల బృందం జిల్లాలో వారం రోజులపాటు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం జిల్లా పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు పై ఆదివారం ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్స్ నిర్వహించారు. ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలోని పీఏ పల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పులతండా, దేవరకొండ మండలం కర్నాటిపల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తాండ, పెండ్లిపాకల గ్రామాలలో ఈ అధికారుల బృందం పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఈ బృందంలో 21 మంది అధికారులు ఉన్నారని, డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవనుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఒక్కో గ్రామానికి ఐదు మంది చొప్పున కేటాయించడం జరిగిందని, సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఆయా గ్రామాల ప్రొఫైల్‌తో పా టు, గ్రామాలలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తయారు చేయాలని, అన్ని విషయాలపై వారికి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారుల బృందం 21 నుండి 24 నుండి వారికి కేటాయించిన గ్రామాలలోనే బస చేస్తారని, 25న అదే మండలం మేజర్ గ్రామపంచాయతీలో అధ్యయనం చేస్తారని, 26, 27 తేదీలలో దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీలలో అధ్యయనం చేస్తారని తెలిపారు. అందువలన వారికి అవసరమైన వసతి, భోజనం, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు, పాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. 28న జిల్లా కేంద్రానికి వచ్చి తనతో సమావేశం అవుతారని, ఈ బృందానికి నోడల్ అధికారులుగా జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్, డిఆర్‌డిఓ ఉంటారని, ఆర్డీవోలు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, తహసిల్దారులు, అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలి కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# చెత్తతో ఉండాల్సిన సిగ్రిగేషన్ షెడ్లు పరిశుభ్రం

### పరిశుభ్రంగా ఉండాల్సిన గ్రామ వీధులు అపరిశుభ్రం

### ఎంపీడీవో పర్యవేక్షణ లోపంతో క్రిందిస్థాయి సిబ్బంది సమయపాలన శూన్యం





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుంది. అందుకు తగిన ప్రణాళికలతో అధికారులకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తోంది. మిగతా 3లో

# ఇదిగో నిధులు... చేయాలి పనులు !

- పల్లె రహదారులకు రూ.15 కోట్లు
- ఏళ్ల కల నెరవేరనుంది - హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పల్లె దారులకు మహర్దశ పట్టనుంది. వర్షం పడితే చిత్తడిగా మారే మట్టిదారులు బీటిగా మారనున్నాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సిఆర్‌ఆర్ కింద తుంగతుర్తి నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేసింది. పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధికీ తుంగతుర్తి నియోజకవర్గంకు రూ.15 కోట్లు నిధులు కేటాయించారు. శాలిగౌరారం, అడ్డగూడూరు, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం మండలాలకు నిధులు ఇచ్చారు. ఈ నిధులతో మట్టి రోడ్లను బీటి రోడ్లుగా మార్చనున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న పల్లెవాసుల కల నెరవేరనుంది. శాలిగౌరారం మండలం వల్లాల నుంచి జాలంవారిగూడెంకు బీటి రోడ్డుగా మార్చడానికి రూ.2.50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం మట్టి రోడ్డు ఉంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు అవస్థలు పడుతున్నారు. మంజూరైన నిధులతో 3.30 కిలోమీటర్లు దూరం వరకు బీటిగా మార్చనున్నారు. రెండు గ్రామాల మిగతా 3లో

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు

### నాగార్జునసాగర్ ప్రాజెక్టు

### 20 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

### ఇన్ ఫ్లో 2, 32,, 110 క్యూసెక్కులు

### ఔట్ ఫ్లో2,45,943 క్యూసెక్కులు

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి, నాగా ర్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు సాగర్ ప్రాజెక్టు వచ్చి చేరుతుంది. దీంతో ఆదివారం సాయంత్రం సమయానికి 20 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లో2,32,110 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో2,45,943క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణా నదికి విడుదల చేస్తున్నామని నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం 20 క్రస్ట్ గేట్ల నుండి నీరు విడుదల అవుతుండగా



14 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 6 క్రస్ట్ గేట్లను పది అడుగుల మేరకు ఎత్తి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. మిగతా 3లో




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని డిపిఎం ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు సన్న రకం వడ్లకు అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కావున ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అనంతరం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులు, మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు డిపిఎం ను సన్న వడ్లకు తేమ 14 శాతం రావాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని ఇది వానా కాలం కావడం,ఇప్పటికి వర్షాలు కురుస్తుండడంతో 14% తేమ శాతం వచ్చే విధంగా వడ్లను ఆరబెట్టడం సాధ్యం కాదని, సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం కూడా సరికాదని కోరగా తేమ శాతం విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని డిపిఎం అన్నారు.ఈ కార్యక్రమంలో సిసి ముత్తయ్య, వి.బి.కేలు లింగాల సత్తయ్య, చలగంటి పద్మ, రైతులు లింగాల వెంకన్న, కోంఢ్ర సత్తిరెడ్డి, లింగారెడ్డి, ఉమేష్ రెడ్డి, శేరి రామలింగారెడ్డి, గాడుదుల అవిలయ్య, దంతాల సామేలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** రైతుని రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతి



రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖాత్ గూడెం గ్రామ శివారులో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపాన మునగాల సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం పాలన చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు మేమున్నామని తమ దృష్టికి తీసుకొనివస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్ పొందాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గ్రామంలో శ్రీ కంఠమ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, జైపాల్ రెడ్డి, జానకి రెడ్డి, కోటయ్య, బుచ్చి పాపయ్య, స్టాలిన్ రెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏవో బుంగరాజు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల కేంద్రంలోని పిఎ, సిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మందుల సామెల్ ఆదివారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ సన్న వడ్లకు 500 రూపాయల



ను ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ఒక తుంగతుర్తి లోనే 400 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. దాదాపు మూడు నాలుగు నెలల్లో వెలుగు పల్లి సమీపంలోని ప్రభుత్వ స్థలము ఇండస్ట్రియల్ పార్కు ఏర్పడబోతుందని దాదాపు 3000 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కరివిరాల కొత్తగూడెంలో ని ప్రభుత్వ స్థలములో గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమములో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనుకు, రాంబాబు, రవీందర్ రెడ్డి, యాకన్న, బిక్షం రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



**యాదగిరిగుట్ట :** ఆలేరు మండలం కొలనుపాకలో ఆదివారం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గౌరవపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను, ఆలేరు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, ఆలేరు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు

(మొదటిపేజీ తరువాయి)

**ప్రాజెక్టుసమాచారం**

ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయంలో నీటిమట్టం 590 అడుగులకు గాను 589.60 అడుగుల నీటిమట్టం నిలువ ఉంది. ఇది 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 310.8498 టీఎంసీలకు సమానం. ప్రస్తుతం రైట్ కెనాల్ ద్వారా 54 96 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 61 73 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29070 క్యూసెక్కులు, 20 క్రస్ట్ గేట్ల ద్వారా 2,02404 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, చాపల చాలర్లు కృష్ణానది నీటిలో చాపల వేట చేయరాదని అధికారులు తాజా ఉత్తర్వులను జారీ చేశారు.

# చెత్తతో ఉండాల్సిన సిగ్రిగేషన్ షెడ్లు పరిశుభ్రం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ వీధుల నుండి చెత్త సేకరించి సిగ్రిగేషన్ షెడ్ లో తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి తడి చెత్తను సంబంధిత ప్లాట్ ఫామ్ లో ఆరబెట్టిన తర్వాత ఎరువు కోసం తయారు చేయాల్సి ఉంటుంది. మండలంలోని రాజుపేట తండా గ్రామపంచాయతీకి సంబంధించి సిగ్రిగ్రేషన్ షెడ్‌లో తడి పొడి చెత్త లేక అక్కడ పరిశుభ్రంగా ఉండడం దర్శనమిస్తుంది. గ్రామ వీధుల నుండి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. చెత్త నుండి కంపోస్టు ఎరువు తయారు చేసి గ్రామ పంచాయతీకి సంపదను సృష్టించాలి ఆ రకంగా జరుగుతుందా అనే ప్రశ్నలు ఉన్నాయి. ఇక కొన్ని గ్రామాలలో గ్రామ వీధుల వెంట చెత్త చెదారంతో ఉండి రోడ్లు వెంబటి కంపచెట్లు పేరకపోయి ఉండడం మనకు కనిపిస్తుంది. దోమల మందు లేక గ్రామ విధులలో వర్షాల ప్రభావంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గడ్డి తొలగింపు మిషన్ ద్వారా గడ్డి తొలగిచడం లేదని ప్రజలు వాపోతున్న పరిస్థితి. ఎంపీడీవో పర్యవేక్షణ లోపంతో ఫీల్డ్ స్టాఫ్‌కు సంబంధించిన కొంతమంది సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు స్పష్టమవుతుంది.

# ఇదిగో నిధులు...చేయాలి పనులు !

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆకారం నుంచి తక్కెళ్ళపహాడ్ వరకు 4.10 కిలోమీటర్ల పంచాయతీరాజ్ బీటి రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం మట్టి రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గం ద్వారా ప్రయాణికులతో పాటు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# తప్పు చేస్తే జరిమానాలు కట్టాల్సిందే



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా స్టేషన్ ఆఫీసర్ ట్రాఫిక్ అంతరాయం కల్పించవద్దని పలుమార్లు హెచ్చరించడం జరిగినది. మౌఖిక ఆదేశానుసారం హాలియా పట్టణంలో గల వీధి వ్యాపారస్తులు ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకుంటూ ట్రాఫిక్ అంతరాయం కల్పించుచున్నందున పలుమార్లు వారికి హెచ్చరించిన. పురపాలక సంఘం ఆదేశాలను, స్టేషన్ హౌస్ ఆఫీసర్ హాలియా ఆదేశాలను ఖాతారు చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించు చున్నందున వీది వ్యాపారస్తులకు జరిమానాలు విధించనైనది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ రెడ్డి, పురపాలక సంఘం వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ చారి, బిల్ కలెక్టర్ శ్రీశైలం గౌడ్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన గండు మహేశ్వరి ఇటీవల మరణించారు. ఆదివారం శ్రీ మాతృ సేవా సమితి సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్, సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ, కాశి విశ్వనాథ్ చారి, జిల్కపల్లి అశోక్,నకిర్త శ్రీనివాస్, అరిగి లింగం, శ్రీరామ్ భాస్కర్, చింతల సురేందర్, ఉప్పల వెంకటేష్, సుర్వి భాస్కర్, నోముల శ్రీరాములు, యాకరి స్వామి,బూరుగుపల్లి వెంకటేష్,చిలుగు రాజు విజయ్, చెరుకు ఎల్లేష్ గౌడ్, నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కొలిచెలిమే శ్యామ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా మండలంలోని జియాపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిచెలిమే శ్యామ్ నియమితులైన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించిన భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కొలిచెలిమే శ్యామ్‌ను మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా కొలిచెలిమే శ్యామ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన పదవికి న్యాయం చేస్తానని రైతుల పక్షాన నిలబడుతానని,రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

సూర్య

21-10-2024 సోమవారం

# చేప పిల్లలు పంపిణీ పథకంలో 50%కోత విధించడం విడ్డురం : రమణ ముదిరాజ్



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : మత్స్యకారుల నోట్లో మన్ను ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో 50 శాతం కోత, బీజేపీ మత్స్య సెల్ ఎల్.వీ.రమణ ముదిరాజ్ గత సంవత్సరం బకాయిలు ఇప్పటివరకు కాంట్రాక్టర్లకు చెల్లించని చేతగాని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం. బీజేపీ పార్టీ మత్స్య సెల్ తెలంగాణ స్టేట్ కో కన్వీనర్ ఎల్ వీ రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జులై ఆగస్టు నెలల్లో చెరువులు కుంటల్లో పోయాల్సిన ఉచిత చేప పిల్లలు అక్టోబర్‌లో మొదలు పెట్టి సరైన సైజు సంఖ్య నాణ్యత లేని నాసిరకం అది కూడా దోమ పిల్లల్లాంటి చేప పిల్లలు మాకొద్దు మొర్రో అంటున్నా చెరువుల్లో తెచ్చి పోయడం సిగ్గు చేటన్నారు. గత సంవ్సరం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు ఇప్పటివరకు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీవి పిట్టల ధొర తుపాకి రాముని మాటల గారడిలే తప్ప చేతలు లేవని ఎద్దేవా చేశారు. నవంబర్ నెలలో వీచే చలి గాలులకు తోడు నెలల తరబడి ఆలస్యంగా పోయడంవలన చేప పిల్లల సైజు పెరగదని దానివల్ల ఆర్థికంగా ప్రభుత్వానికి లాబాల పరంగా మత్స్యకారులకు తీవ్ర నష్టమన్నారు. ముందు చూపు ఆలోచన లేకుండా ఇవ్వాలా వద్దా అన్న మీ మాంసలో కాంగ్రెస్ ప్రభుత్వం కాల యాపన చేసి ప్రతి ఏటా ఇస్తున్నట్లుగా దాదాపు 100 కోట్లు కాకుండా 50% కోత విధించి మత్స్యకారుల నడ్డి విరవడం దారుణమన్నారు, వాస్తవంగా 100 కోట్లు కూడా సరిపోవని నిధులు పెంచి 200 కోట్లు కేటాయించాల్సింది పోయి గత ఆరేండ్లుగా ఇస్తున్న పథకంలో 50% కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించి మత్స్యకారుల కడుపులు కొట్టడం ఎంతవరకు సమంజసమొ డిబేట్ లకొచ్చి కూర్చోని మాట్లాడే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని సవాల్ చేశారు.













## ఉద్యోగాల భర్తీ పై
## బీజేపి, బిఆర్ఎస్ కుట్ర
## నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ నాయకులు మిర్యాల సాయి




శాలిగౌరారం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై బీజేపి, బిఆర్ ఎస్ విష ప్రచారం చేస్తున్నాయని తుంగతుర్తి నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ నాయకులు మిర్యాల సాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి పక్షాలు పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తుంటే వాటిని అడ్డుకునేలా బిఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తు న్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలను భర్తీ పూర్తిస్థాయిలో చేయకపోగా పేపర్ లీకేజీలు చేయడంతో పాటు నేడు ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుంటుంటే వాటిని అడ్డుకోవడం సరైన విధానం కాదని గతంలో బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ నిరుద్యోగులకు ఇస్తానన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు.









## నియోజకవర్గ అధ్యక్షులుగా రావులపాటి రవిశంకర్



హాలియా, మేజర్‌న్యూస్ : ఆదివారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో హాలియా బిఎస్పీ నాగార్జునసాగర్ నియోజకవర్గం నూతన కమిటీ నియామకం నాగార్జున సాగర్ నియోజకవర్గ నూతన కమిటీ సమిక్ష సమావేశానిలో నియోజకవర్గ అధ్యక్షులు రావులపాటి రవి శంకర్ నియమించడం జరిగినది. నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తక్కేళ్లపల్లి శ్రీను అధ్యక్షతన నాగార్జున సాగర్ నియోజకవర్గ నూతనంగా నియామకాల కార్యక్రమంలో లినల్లగొండ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు పాల్గొని ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తు పార్టీ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని నిర్మాణంలో భాగస్వములు కావాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జిల్లా ఇంచార్జి కత్తుల కాన్షిరాం పాల్గొని పార్టీ నిర్మాణంలో భాగం కావాలని కోరారు. ఇట్టి కార్యకమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా జిల్లా శేఖర్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శిగా బొల్లెంపల్లి శంకర్, నిడమానూరు మండల అధ్యక్షులుగా బషీపాక శివలను నియమిచడం జరిగింది.

# విరాళాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలు అందజేత

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కొండపైన వయోవృద్ధులు, దివ్యాంగులు,చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనం కోసం వేచి ఉండు షెడ్డును ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులను బ్యాటరీ వాహనంలో ఎక్కించుకొని కొండపైకి తీసుకొని వెళ్లారు. అనంతరం యాదగిరిగుట్ట దేవస్థానానికి దాతలు అందించే విరాళాల సేకరణ కోసం ప్రత్యేకమైన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలను దేవస్థానానికి అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.








## భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట దేవస్థానంలో ఆయన వికలాంగుల కోసం బ్యాటరీ వెహికల్స్ కొరకు ఏర్పాటు చేసిన షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో భక్తుల సౌకర్యాలే ప్రధానంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే డార్మెట్రిహాలు ప్రారంభించమని భక్తులు రాత్రి నిద్ర చేసేందుకు వీలుగా భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. త్వరలో వసతి గదులు మరిన్ని సౌకర్యాలు



కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆలయ గోపురానికి బంగారు తాపడం చేయించే పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గుట్ట దేవస్థానంలో భక్తులకు అవసరమైన ఇతర సదుపాయాలను కల్పించేందుకు అధికారులచే ఎప్పటికప్పుడు పరిశీలన చేయించి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో గుట్ట దేవస్థానాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేవస్థానంలో అన్ని రకాల అభివృద్ధి పనులు నిర్వహించేందుకు అందరి సూచనలు తీసుకొని ఆ సూచనలు మేరకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం


శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గ్రామంలో కంట్ల మహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి రూ.100116లు విరాళం అందించినట్లు సంఘం అధ్యక్షుడు కర్నాటి క్రిష్ణ, కార్యదర్శి వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నెంబర్లు సభ్యులు చిన్న సైదులు, వడ్లకొండ బిక్షం, రామక్రిష్ణ, ఐతగోని సైదులు, వడ్లకొండ వెంకన్న, లింగయ్య, నాగయ్య రవి, నరేష్, వేముల విక్రమ్,వడ్లకొండ సతీష్, వెంకన్న, వింగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.











# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థులు గరిడేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1993 - 1994 బ్యాచ్‌కి చెందిన పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 30 సంవత్సరాల చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కష్ట సుఖాలను ఒకరునొకరు పాలు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు పాఠాలను, జీవిత సత్యాలను, బోధించిన ఆనాటి పూర్వ ఉపాధ్యాయులతో తమ అనుభవాలను పంచుకున్నారు. అందరూ కలిసి మెలిసి తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ గ్రూపు ఫోటోలు దిగారు తమతో పాటు చదివి భౌతికంగా తమ మధ్యలో లేని చనిపోయిన వారిని స్మరించుకొని నివాళులర్పించారు. అందరూ పది కాలాలు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఉపాధ్యాయులు దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పానుగోత్ చత్రు నాయక్, పూర్వ ఉపాధ్యాయులు పిన్నపురెడ్డి చంద్రారెడ్డి, నలబోలు వెంకటరెడ్డి, సకినాల వెంకయ్య, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, కొండ బిక్షపతి, కంచనపల్లి నాగేశ్వరరావు చారి, రంగారెడ్డి, అమృతా రెడ్డి, వెంకట్ లక్ష్మి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పోలిశెట్టి అంజయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో నూతనకల్ ఉమ్మడి మండలంలోని మాలధారణ స్వాములకు 60 రోజుల పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించే కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చురుకంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు దాచేపల్లి శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షునిగా కామున సత్యనారాయణ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా చూడి మధుసూదన్ రెడ్డి గురుస్వామిలను, కమిటీ సభ్యులుగా తీగల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి, సైరెడ్డి వీరారెడ్డి, బిక్కి సంపత్, మేడిపల్లి లింగస్వామి, ఆకుల మల్లేష్ గురు స్వాములను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని అన్ని రకాల మాలాధారణ స్వాములకు 60 రోజుల పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు దానికిగాను ఈ కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ అధ్యక్షులు పొల్లా నరసింహారావు, సంకినేని అనిల్ కుమార్, ధరావత్ రమేష్, స్థానిక ఆలయ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు సహాయం అందించి

# దాతృత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్

నకిరేకల్ : మిర్యాలగూడ బొక్కమంతలపాడు చెందిన వంశీకృష్ణ ఖమ్మంలో పౌరోహిత్యం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. తల్లి శ్రీదేవి మేనెంజెటిస్(మెదడుకు సంబంధించిన) వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారనీ తెలుసుకొని నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు 20,200రూ. ఆర్థిక సహాయం అందించారు మరియు హైదరాబాద్ జిల్లెలిగూడకి చెందిన శ్రీకాంత్ చారి నిరుపేద కుటుంబం. 2 కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో తల్లి



కిడ్నీ ఇస్తానికి ముందుకు వచ్చింది. చికిత్సకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు తెలుసుకొని 20,200 సహాయం అందించారు. మొత్తం రెండు కుటుంబాలు కలిపి 40 వేల 400 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఫౌండర్ కర్నాటి నరేష్, బోడకుంట శ్రీనివాస్ బోల్లేని నవీన్, వంశీకృష్ణ చార్యులు పాల్గొన్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఫౌండర్ కర్నాటి నరేష్ మాట్లాడుతూ మేము ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలాంటి ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం అందిస్తున్నమని తెలిపారు. వీళ్ళు చేస్తున్న మంచి పనినీ అందరూ అభినందిస్తున్నారు.


# మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్చానాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న 2008 పదవతరగతి బ్యాచ్ అతని స్నేహితులు ఆదివారం తూర్పు తండాలోని అతని కుటుంబాన్ని పరామర్శించారు. బిచ్చ నాయక్ మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. మృతుడికి ఒక పాప ఒక బాబు ఉన్నారు. ఆ చిన్నారుల భవిష్యత్తు కోసం తోటి స్నేహితులు 60 వేల రూపాయలు మృతుడి భార్యకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఏ సహాయమైనా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, రాజేందర్ నాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 43,81,003.



## యాదవ సంఘం భవన నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరి పల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులమీదుగా యాదవ సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదవుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు యాదవుల కులవృత్తి కోసం ప్రభుత్వం నుంచి తగిన విధంగా నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు యాదవ సంఘం భవనం ద్వారా యాదవులు తమ యొక్క సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎప్పటికప్పుడు కలుసుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. యాదవులకు అన్ని విధాలుగా సహకరించేందుకు తనవంతుగా ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ సందర్భంగా యాదగిరిపల్లిలో యాదవ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో యాదగిరి పల్లి యాదవ సంఘం అధ్యక్షులు ఆకుల గణేష్ యాదవ్, సంఘం నాయకులు వల్లాల శివ మల్లయ్య, కాటం రాజు, ఆంజనేయులు, వెంకటేష్, బాలరాజు, సత్తయ్య, బాలయ్య, రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాలు పూలమాలలతో సత్కరించారు.

# బిజెపి సభ్యత్వ నమోదు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం మాదాపురం, నాగాయపల్లి, గోపాలపురం, ములకలపల్లి, వాసాలమర్రి, మల్కాపురం గ్రామాల్లో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బానోతు నరేందర్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీరు రాజేందర్రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనే యులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాండు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్ పాల్గొన్నారు.

# టిఎస్‌జీహెచ్‌ఎంఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రాపెల్లి శ్రీనివాస్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాపెల్లి శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారిణి వి.మాలతి, పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు బల్ల ఉపేందర్ రావు, మండల గెజిటెడ్ హెడ్మాస్టర్లు సత్యం, బాలమణి, మంజుషా రాణి, స్వరూప,సుజాత, అదే విధంగా పిఆర్టియుటిఎస్ తుర్కపల్లి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బాశెట్టి విష్ణు, సంకేపల్లి సంపత్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పెద్ది బిక్షమయ్య, డి టి ఎఫ్ అధ్యక్షుడు కర్రె శ్రీశైలం అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతర మండల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మండల, జిల్లా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# రైతు భరోసా ఎగవేత పై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి రాగానే విస్మరించిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్ పూర్తి అయినప్పటికీ రైతు భరోసాను రైతులకు అందించకపోవడం సిగ్గుచేటని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరాతి ఘోరంగా విఫలమైందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజలకు రైతులకు మేలు కలిగే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని లేనట్లయితే రాష్ట్ర మొత్తంలో రైతు పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ జడ్పిటిసి నర్సింగ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, నాయకులు మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్, వీర మల్ల యాదగిరి, లింగారెడ్డి, సంపత్, సతీష్, విజయ్, సాగర్, ప్రవీణ్, అవిలయ్య, నాగు నాయక్, కృష్ణమాచారి, దంతాల సామెల్, మల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దేవరకొండ బస్టాండ్ సమీపంలో రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధుకు రామ్ రామ్ చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్‌కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు వారి ఉసురు తప్పదు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు.. మేము రూ. 15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్. పేదల ఇండ్లను, జీవితాలను పడకొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా ? మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా ? పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు. రైతులకు ఇవ్వాల్సిన ఈ వర్షాకాలం రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రాస్తారోకో, ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రమావత్ నర్సింహ, జనీబాబా, బాబా, ఆఫ్రోజ్,పల్లా లోహిత్ రెడ్డి,నల్లగసు సత్యనారాయణ, సూరి, యువజన విభాగం మండల,పట్టణ అధ్యక్షులు జెల్ల రేణు,పొట్ట మధు, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, జమిర్ బాబా, మాడం రాములు, దూడ బావోజీ, జూలూరు రమేష్ గౌడ్, సభవత్ నరహరి, గుండాల వెంకట్, అడరపు హరికృష్ణ, జానీ, పగిడిమర్రి సతీష్, నేనావత్ కళ్యాణ్,మల్లేష్ నాయక్, కొమ్ము ఉదయ్, లెండల లక్ష్మీకాంత్,వెంకటేష్, శ్రీను, రవి, మహేష్, శ్రీనివాస్, మల్లేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.





**గరిడేపల్లి :** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ



తీరుకి నిరసనగా నేడు గరిడేపల్లి మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహా రెడ్డి గుగులోతు కృష్ణ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకి నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ గుగులోతు కృష్ణ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈ సందర్భంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగ్గా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరంరెడ్డి శంబిరెడ్డి, మాజి వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజి సర్పంచు కీత జ్యోతి రామారావు, అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ ఎంపీటీసీలు శోభన్ బాబు, ఇస్సాకు, పిడమర్తి అంజి,మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, బానోతు వెంకటేశ్వర్ల, రాజమౌళి, ముంగి అచ్చయ్య, రేవురి వీరస్వామి, యూత్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి నరేష్, ఉమ్మడి కృష్ణారెడ్డి, డి.నారాయణ, గులాం, సతీష్, కుమార్, బాలాజీ, అంజయ్య మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతి నిధులు, శ్రేణులు, మహిళలు, యువకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి



బొమ్మ దహనం కార్యక్రమం బిఅర్‌యస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీఎంస్ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ గడ్డితినే సర్కారు గద్దెమీద ఉన్నది. అన్నంపెట్టే రైతన్నను ఆగంబట్టిస్తున్నది. కెసిఅర్ ఇచ్చిం దానికన్నా సగం ఎక్కువిస్తానని జెప్పి అసలుకే ఎసరు పెట్టింది రైతుబంధు కాదు భరోసా అన్నది. బంధూ లేదూ భరోసా లేదు బాజార్ల పడేసింది ఆగమాగం అడివడివి. చేసిందేమీ లేదు నాస్తి చెప్పుకునేవే జాస్తి. అన్నం తినేటోళ్ళమైతిమి అడిగే తీరాలె. కాంగ్రెస్‌ను కడిగే తీరాలె. రైతుల పక్షం నిలిచే తీరాలె అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేన్నబోయిన సైదులు, నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య యాదవ్, ఇంజమూరి రాములు, పల్లెపంగు నాగరాజు, ఇంజమూరి రాజేష్,ఆనంతు రాంబాబు, జక్కన్న, చిట్యాల శ్రీను,సుందరయ్య,బుచ్చి రెడ్డి గుర్రం మార్కండేయ, జెట్టి వెంకన్న, సైదిరెడ్డి, రామక్రిష్ణ, సైదిరెడ్డి, నాగార్జున, పోకబటత్తిని శేఖర్, కాశీ, భరత్, నందిపాటి గురవయ్య, బుడిగే సతీష్, నాగుల్ మీరా, అంబటి నాగయ్య, లావుడ్య శ్రీను నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట :** రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు



రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాజాపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం, వానాకాలం రైతు భరోసా ఎక్కువట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు నిరసనగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా క్యాబినెట్ సబ్ కమిటీ, కొత్త గైడ్ లైన్స్ అంటూ డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు చేస్తున్న అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ సహించదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికల ముందు కేసీఆర్ చెప్పిన మాట రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాలనిజం చేసింది అన్నారు. వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి రైతు నోట్లో మట్టి కొట్టారన్నారు. వానాకాలం రైతు భరోసా ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వాల్సిందేనని.. లేదంటేకాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,గుంటి మధుసూదన్ రెడ్డి,చామకూర గోపాల్,కాకల్లా ఉపేందర్, గుర్రం నరసింహులు, బడిదే వీరేశం,రామిండ్ల నరేందర్,గుంటి కృష్ణ, పల్లె సంతోష్, లక్ష్మణ్ నాయక్, కరీం, గంధమల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ పిలుపుమేరకు చండూరు మండలం




మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సూచన మేరకు. ఆదివారం రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే ప్రతి లబ్ధిదారునికి అందజేసేలా నిధులు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చండూరు పట్టణంలోని చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రైతులను, ప్రజలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మరియు రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతులకు లబ్ధిదారులందరికీ రెండు లక్షల రుణమాఫీ మరియు రైతు భరోసా నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలార్ అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం వెంకట్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్, మండల పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, తేలు కుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య, గండురి నరేష్, భూతరాజు వెంకన్న, ఇడికోజు నాగరాజు, మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మునుగోడు :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు ఆని



బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మునుగోడు నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మునుగొడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతు ఋణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటీకి వరకు ఋణ మాఫీ వేయడం లేదని రేపు మాపు అని చెప్పి కాలయాపన చేయడం సారి కాదన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా మరియు ఋణ మాఫీనీ వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్,ఎడవల్లి సురేష్ కుమార్, దోటి కరుణాకర్, మాదనబోయిన పరమేష్ యాదవ్, ఐతగోని విజయ్, జంగిలి సాంబయ్య, ఈద శరత్ బాబు, పూల వెంకటేష్, బోయ వెంకన్న, ఎల్లంకి శ్రీశైలం, జిల్లా సుఖేందర్, మేక నవీన్ రెడ్డి, పందుల పాపయ్య, బండారు శ్రీనివాస్, సింగం సైదులు,సాదు రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే జీవితం అంకితం

## స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం

## లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో కాసరబాద్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం




సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : ప్రారంభించిన మాజీ మంత్రి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి. జీవితాంతం ప్రజా సేవకే నా జీవితం అంకితం అని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల సూర్యాపేట మండలం కాసరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారంతో సూర్యాపేట నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంటి శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని, ప్రైవేటు ఆసుపత్రిలో యాభై వేల వరకు ఖర్చవుతుందని, కాబట్టి పేదలు ఉచిత ఆపరేషన్ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో స్వర్గీయ మీలా సత్య నారాయణ చైర్మన్‌గా వున్న సమయంలో తాను శాసనసభ్యునిగా లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి సహాయం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం, సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు సోమవారం నుండి ఆపరేషన్‌లు చేస్తామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, నంద్యాల నర్సింహ రెడ్డి, సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అబ్దుల్ రహీం, పోలగాని సైదులు, సంకరమద్ది వెంకట్ రెడ్డి. కొల్లు నరేష్, కొల్లు సైదులు, దంతాల నరేష్, చింతా భాస్కర్, ఊరుకొండ రమేష్, చౌడోజు వీరాచారి, కిరణ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# కార్పొరేట్‌లకు భజన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : కార్పొరేట్లకు భజన చేస్తున్న కేంద్ర ఎన్డీఏ ప్రభు త్వం కార్పొరేట్లకు భజన చేస్తూ కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభు త్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారంలో సిపిఎం 8వ పట్టణ మహాసభ దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లైంగిక దాడి కేసులో జైల్లో ఉన్న డేరా బాబా ను హర్యానా ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఫెరోల్ పై బయటికి పంపి ప్రచారంలో వాడుకుంటున్నారని విమర్శించారు. ఒక కుటుంబం పై దాడి చేసి గర్భవతిగా ఉన్న మహిళపై లైంగిక దాడి చేసిన దుండగులకు గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం అలాంటి వారికి బిజెపి నేతలు వంత పాడడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు 18 శాతం తగ్గితే భారతదేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించడం లేదని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేలా కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వదిలిపెట్టి పరస్పరం విమర్శలు చేసుకోవడంతోనే కాలం వెళ్లదీస్తున్నారని విమర్శిం చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదల కడుపులు కొడుతూ పెద్దల పొట్టలు నింపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక చట్టాల అమలు చేస్తుందని ఇది ఇలాగే కొనసాగితే బంగ్లాదేశ్ పరిస్థితి భారతదేశంలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ దోపిడిని పేద ప్రజలు కొంతవరకు మాత్రమే సహిస్తారని సహనం నశించినప్పుడు ఎంతటి వారినైనా ఎదిరించేందుకు వెనుకాడరని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం. కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభానికి ముందు సిపిఐ ఎం జెండాను సీనియర్ నాయకులు కుంభం కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరు నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టణ కార్యదర్శి ఎండి సలీం గత మూడు సంవత్సరాలు జరిగిన కార్యక్రమాల కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి సభ్యుల చర్చ అనంతరం ఆమోదింప చేయడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ గాదే నరసింహ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభం ముందు అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, అనంతరామ శర్మ ప్రొఫెసర్ సాయిబాబా తదితర అమరవీరులకు సంతాపం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం 19 మందితో నూతన కమిటీని, పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, పాక లింగయ్య, మైల యాదయ్య,, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, ఆకిటి లింగమ్మ, గుండాల నరేష్, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, కోట్ల అశోక్ రెడ్డి, ఎగ్బాల్ సాజిద్, కందుల అశోక్, శాఖ కార్యదర్శులు కారంపూడి రాము, సీతా వెంకటయ్య, దండెంపల్లి దశరథ, పనస చంద్రయ్య, కుంభం లక్ష్మమ్మ, రుద్రాక్షి రామచంద్రు కోట సైదులు మేడిశెట్టి లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

